RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :208 | బుధవారం 15 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత



హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



"కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్, ఎంపీ సీట్ల పునర్విభజన అంశాలను కలగాపులగం చేస్తోంది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న పునర్విభజన తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం జరుగుతుంది.

# పునర్విభజనతో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు అన్యాయం

**తెలంగాణకు మరో 13 ఎంపీ సీట్లు వస్తేనే న్యాయం..**

**ప్రస్తుత లోక్‌సభ సీట్లలో 33 శాతం మహిళలకు ఇవ్వండి..**

**ఆ మేరకు అసెంబ్లీలోనూ కేటాయిస్తాం**

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడున్న 543 సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తున్నామని చెప్పమనండి.. మేం కూడా క్షణం ఆలస్యం చేయకుండా 119 అసెంబ్లీ సీట్లలో 33 శాతం మహిళలకు కేటాయిస్తాం. పురుషులతో పాటు సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించేలా శ్రమించింది డాక్టర్ అంబేద్కర్ మాత్రమే"నని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల కమిటీ మంగళవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవంలో సీఎం పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. "ఎంపీ సీట్లు గంపగుత్తగా 50 శాతం పెంచుతామంటున్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తామంటున్నారు. ఈ రెండింటి వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. తెలంగాణలో ప్రస్తుత 17 ఎంపీ సీట్లకు అదనంగా 13 పెరిగితేనే న్యాయం జరుగుతుంది. లేదంటే మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు నష్టమే. జనాభా నియంత్రణను



సమర్థంగా అమలు చేసిన దక్షిణాదికి సీట్లు తగ్గించడమే బ ఎ ూ వ ా న వ ా ? రాజ్యాధికారం చేపట్టాలంటే మనమందరం సీట్లు పెంచుకునేందుకు కొట్లాడాలి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక మేం చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా చరిత్ర సృష్టించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు పాలనలో ప్రాధాన్యమిస్తున్నాం. పదేళ్ల పాలనలో వందేళ్లకు సరిపడా నష్టం చేసిన వారు ఇప్పటికీ వెనక నుంచి గోతులు తవ్వుతున్నారు. వారికి మీరే బుద్ధి చెప్పాలి".



### భారత ప్రజాస్వామ్య పటిష్టతకు
## అంబేద్కర్ కృషి



సిద్దిపేట: ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది.



2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు**

**10 మంది కార్మికులు మృత్యువాత**

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా



2లో..

**కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక**

**నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్**

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

**లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా**

**ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు**

**ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా**

**రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



2లో..

దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



2లో..

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం**

**రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం**

**అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు**

**విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.



2లో..

## అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

**గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది**

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

పాట్నా:బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?


న్యూఢిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# సౌరశక్తితో విద్యుత్ ఆదా



అనకాపల్లి: సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారథి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి..

గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే



హైదరాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశంలో అతిపెద్ద

## ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



ఖమ్మం:దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

# ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్దాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్దానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హ్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హ్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హ్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది.

# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి**

అనకాపల్లి: నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు.

# అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

**గుర్రంపోడు (చేపూరు), ఏప్రిల్ 14,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడు ఎస్సై వెంకన్న మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల రోడ్డు భద్రత ప్రణాళికలో భాగంగా, గ్రామస్థులందరూ రోడ్డు నియమాలను గౌరవించాలని కోరారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు.

అనంతరం తహశీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రమాద సమయాల్లో 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ , నరేందర్,ఉప సర్పంచ్ ఏరుకొండ నరసింహ , వార్డు సభ్యులు సీత చిన్నబాబు , బుర్రి మహేష్, నిరసనమెట్ల మహేష్, నడ్డి శంకరయ్య, నీలకంఠం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లు రామస్వామి, సంధ్య, ఏఎన్ఎం పారిజాత, అన్వేష్, సాయి, హరి, కిలారి రామలింగం స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి స్పూర్తితో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 మన సాక్షి:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, అన్నారు మంగళవారం అంబేద్కర్135 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఒగ్గు సోమన్న, టిఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి గూడపూరి ఉపేందర్ , కమిటీ సభ్యులు కత్తి రవీందర్, గద్దల వెంకటేశ్వర్లు, నందిపాటి పెరమయ్య, ఒగ్గు ప్రవీణ్, చిన్న పంగి నాగరాజు, జేఎల్ఎం ఒగ్గు గోపి , ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నకెరకంటి కవిత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండేటిగోపి గ్రామ ప్రజలు యువకులు ఆశా కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్యాపేట రూరల్,14 ఏప్రిల్, మనసాక్షి**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో జర్నలిస్టు చింత సతీష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు. మహిళల హక్కుల కోసం వారి చదువు కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఎన్నో కష్టాలు ఎదురైనా పట్టుదలతో చదువుకున్నారని ఆయన ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతం లింగయ్య, పంచాయతీ కార్యదర్శి వసంత, వార్డ్ మెంబర్లు పంతం స్వరూప, చింత మంజుల, యాతశీ కవిత, నర్సింగ్ నాగలక్ష్మి, ఏఎన్ఎం ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రమ్మ, ఆశాలు మేరమ్మ, రాజేశ్వరి విఓఏ చింత సరోజ,యువకులు పచ్చిపాల సైదులు, పంతం సతీష్, పంతం శ్రీను, చింత లింగయ్య పంతం నాగయ్య,, చింత సైదులు, చింత నాగరాజు, చింత సంపత్, చింత కళ్యాణ్, నెమ్మది వికాస్, పంతం గోవర్ధన్ మహిళలు చింత ఎల్లమ్మ, పంతం సోమమ్మ, పంతం ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యంగా పని చేయాలి

**మేళ్లచెరువు,ఏప్రిల్14,మనసాక్షి:**



మేళ్లచెరువు మహాసిమెంట్ పరిశ్రమలో మంగళవారం జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు పతాక ఆవిష్కరణ చేసి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు, ఈ సంవత్సరం నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ సందర్భంగా విడుదల చేసిన " థీమ్ " "సురక్షిత పాఠశాలలు, సురక్షిత ఆసుపత్రులు, మరియు అగ్ని భద్రత అవగాహన సమాజం కొరకు అందరం చేతులు కలుపుదాం- అగ్ని ప్రమాదాలు నివారిద్దాం " అనే నినాదం పై ప్రసంగించి కార్మికులకు అవగాహన కల్పించారు. భద్రత అనేది ఆప్షన్ కాదని,ప్రతి ఒక్కరికీ అవసరమని,కేవలం పరిశ్రమలోనే కాకుండా పాఠశాలలో, ఆసుపత్రిలో, సమాజంలో అన్నిచోట్లా భద్రత అతి ముఖ్యమైన అంశమని ఆయన అన్నారు. పాఠశాలలో, ఇంట్లో ప్రతి ఒక్కరు భాధ్యత గా పిల్లలకు అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించాలని అన్నారు. కార్మికులు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకొని పరిశ్రమలో, బయట ఎక్కడా అగ్నిప్రమాదం జరగకుండా తగు జాగ్రత్త వహించాలని అన్నారు. కార్మికులు భద్రత తో పాటుగా వారి వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. జాతీయ అగ్నిప్రమాద వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయని ఈ వారం రోజులు పరిశ్రమలో అన్ని ప్రాంతాల్లో కార్మికులకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం యాజమాన్యం అధునాతనమైన ఫైర్ టెండర్ కొనుగోలు చేసి,సామాజిక బాధ్యత లో భాగంగా మై హోమ్ ఇండస్ట్రీస్ పరిసర గ్రామాలలో ఎక్కడైన అగ్ని ప్రమాదం జరిగినా స్థానిక ప్రభుత్వ అగ్నిమాపాక అధికారుల సౌజన్యముతో ప్రమాదాలను నివారించే ప్రయత్నం చేస్తూన్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల పై అవగాహనా కర పత్రం విడుదల చేసి కార్మికులకు అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు,హెచ్ ఓడీలు ,ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే తెలంగాణ ఏర్పాటు .

**తుంగతుర్తి మన సాక్షి ఏప్రిల్ 14.**



తుంగతుర్తి మండల పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 135వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి బి.ఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ . రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దోహద పడిందని అన్నారు 18సం. నిండిన యువతీ యువకులందరికీ ఓటు హక్కు కల్పిస్తూ రాజ్యాంగం లో పొందు పర్చారని అన్నారు. సామాజిక వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. మండల నాయకులు తడకమళ్ళ రవి కుమార్.. గోపగాని రమేష్.ఉప్పల నాగమల్లు. గోపగాని శ్రీనివాస్ నాయకులు మల్లేష్. మల్లికార్జున్. సాయికిరణ్. వెంకటేష్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొనీ తుంగతుర్తి లో విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు

# నడికుడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

**గుర్రంపోడు, ఏప్రిల్ 14, మన సాక్షి :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని నడి కూడ గ్రామంలో నడికూడ గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ పొనుగోటి రఘుపతిరావు తండ్రి పొనుగోటి రామ్ గోపాల్ రావు జ్ఞాపకార్థం యొక్క ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ దాసరి ముత్తమ్మ యాదయ్య,వీకేఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రోప్రైటర్ వెలగపూరి కరుణాకర్ రావు,ముఖ్య నాయకులతో కలిసి విగ్రహ దాత పొనుగోటి రఘుపతిరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు వెలగపూరి రాంబాబు రావు, మారపాక శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,మాజీ సర్పంచులు పోలేని రామచంద్రం,ఐతరాజు జానయ్య,ఎం.డి సత్తార్, గార్లపాటి శ్రీను,కృష్ణమాచారి,నడి కూడ ఉపసర్పంచ్ టంగుటూరి సాయి,మాజీ ఉపసర్పంచ్ శంకరయ్య,బొల్లారం ఉపసర్పంచ్ జంగాల చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య,నడికూడ వార్డు సభ్యులు,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మరియు సభ్యులు, నడికూడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 14,మన సాక్షి :**



మండల కేంద్రం సంస్థాన్ నారాయణపురంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ..

దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ రూపశిల్పిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం నాయకులు ధరణి సాయిలు, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, గుండమల్ల రమేష్, కట్ట కృష్ణ, గుండమల కృష్ణయ్య, కట్ట బొరేష్, మందుగుల శ్రీనివాస్, మహేశ్వరం సంజీవ,గుండమల్ల లింగస్వామి, ఏము యాదయ్య,ఈసం శివకుమార్, నరేష్ ,నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ ఎర్పుల అంజమ్మ,మహ్మదబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,దుబ్బాక బాస్కర్ ,చిలువేరు అంజయ్య, గనం నర్సింహ్మా దళిత బహుజన సంఘం నాయకులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజమెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.

# మిర్యాలగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14, మన సాక్షి :**





భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా,, బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సహా పంక్తి భోజనాలు చేయడం జరిగింది. అనంతరం ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసారుఅనంతరం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా బీ ఎల్ ఆర్ మాట్లాడుతూ

నేడు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ, ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది అని అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. ఇలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల, రాజకీయ పార్టీలకి అతీతంగా అందరం ఐకమత్యం తో భాగస్వాములు అవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, నాయకులు పగిడి రామలింగయ్య, సైలాబ్ నాయక్, బెజ్జం సాయి, తలకొప్పుల సైదులు, డాక్టర్ రాజు, కొమ్ము శ్రీను, తాళ్లపల్లి రవి, ప్రభాకర్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి



**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 14 ,మన సాక్షి:**

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో దళిత విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చిలకరాజు చందన రాజు, స్థానిక ఎస్సై జగన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి మరియు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సమానత్వం,సామాజిక న్యాయం,స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు దళిత యువత సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ర్యాంకులు సాధించిన వారికి సన్మానం

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 మన సాక్షి:**



మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం సర్పంచ్ ఓగ్గు కిరణ్ కుమార్ సింగిరెడ్డిపాలెం గ్రామంలో నూతనంగా బ్యాంకు ఉద్యోగం సాధించిన పేర్ల మహేష్ తండ్రి లింగయ్య, మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో ఎం పీ సీ గ్రూపులో 470/468 మార్కులు సాధించి గ్రామానికి, మండలానికి పేరు తెచ్చిన భూక్య చాణిక్య కుశలవ్ తండ్రి నగేష్, వీరిని అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ కంభపాటి మహేష్, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, గ్రామ పాలకమండలి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మైలాపురంలో అంబేద్కర్ జయంతి

**గుర్రంపోడు , ఏప్రిల్ 14, మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని మైలాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. 'జై భీమ్ యూత్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కట్ట వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మైలాపురంలో మునుపెన్నడూ లేని విధంగా అంబేద్కర్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన అందరివాడని కొనియాడారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది అంబేద్కర్ జయంతి నాటికి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇంతటి ఘనమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జై భీమ్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, యాట వెంకటరెడ్డి, పంజం శ్రీనివాస్ రెడ్డి, పంజం ప్రభాకర్ రెడ్డి, పంజం కరుణాకర్ రెడ్డి, రాజబోయిన కిరణ్, పోలే అచ్చాలు, దండు అంజయ్య, దండు బిక్షమయ్య, అందుగుల కొండలు, దండు రాంబాబు, దండు శంకర్, పోలే అశ్విందర్, గణేష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కు స్వాగతం

**సూర్యాపేట ఏప్రిల్ 14 మనసాక్షి**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్తూ మంగళవారం మార్గమధ్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం హోటల్ 7లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రవిబాబు, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఓబిసి వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, చకిలం రాజేశ్వరరావు, నేరెళ్ల మధు గౌడ్, చింతమల్ల రమేష్, కరుణాకర్ రెడ్డి, భూక్య రాజు నాయక్, వీరమల్లు యాదవ్, రెబల్ శ్రీనివాస్,జితేందర్, జానీ, ప్రవీణ్, లింగ నాయక్, నేరెళ్ల నరేష్, అభినయ్,నంద్యాల మహేష్ రెడ్డి, నిఖిల్ నాయుడు,అశోక్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆశయాలు సాధించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14, మన సాక్షి:**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి దళిత సంఘాల నేతలతో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని వీధుల గుండా భారీ ర్యాలీ తీశారు. జై భీమ్....జై భీమ్....జై భారత్....జై తెలంగాణ నినాదాలతో పుర వీధులు దద్దరిల్లాయి. అనంతరం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి, చర్చి రోడ్డు, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశానికి డాక్టర్
బీఆర్ అంబేద్కర్ అందించిన సేవలను స్మరించుకున్నారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిందని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్..!

- గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య

**వేములపల్లి, ఏప్రిల్ 14, మన సాక్షి:**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య అన్నారు. మంగళ వారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలం లోని రావులపెంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా గోవర్ధన్, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు,వార్డు మెంబర్లు పురాణపు సైదులు, చింతపల్లి నాగరాజు, పెద్దపంగా ప్రసన్న కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్,నాయకులు జిన్నా శేఖర్ రెడ్డి, పజ్జూరి అశోక్, పసుల రమేష్, కత్తుల సైదులు, శ్రీను, నాగయ్య, నాగరాజు, నరసయ్య,సామాజిక దాత ఓరుగంటి రమేష్,గ్రామస్తులు లింగయ్య, శ్రీను, సైదులు, వెంకటేశ్వర్,వెంకన్న, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**వేములపల్లి,ఏప్రిల్ 14,మన సాక్షి:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ అని సర్పంచ్ నారబోయిన సతీష్ అన్నారు.మంగళవారం మండలంలోని సల్కునూరు గ్రామంలోని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచమల్ల చిన్న సైదులు, పాలకవర్గం సభ్యులు,విలేజ్ పోలీస్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రాలు వచ్చాయి.

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ, ఏప్రిల్ 14, మన సాక్షి.**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా ,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు . యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడంజరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్
సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు . జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# అంబేద్కర్ జయంతి

**తుంగతుర్తి, మన సాక్షి ఏప్రిల్ 14.**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామపంచాయతీ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు

## కేతేపల్లి లో ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి



**కేతేపల్లి ఏప్రిల్ 14 మనసాక్షి.**

కేతేపల్లి మండలంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో 135వ అంబేద్కర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శిలా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**పెన్ పహాడ్, ఏప్రిల్ 14 మన సాక్షి:**

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ రావు సర్పంచ్ ఇటికాల శ్రీను, పెన్ పహాడ్ మండల మాజీ వైస్ ఎంపీపీ అని రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావుహాజరైన ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అని రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి రోజున అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, ఉప సర్పంచ్ సరితా సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లక సైదులు, వార్డు సభ్యులు చిత్రం సురేందర్, పేరం మస్తాన్, పేరం శుభకీర్తి మధు, బొల్లక సౌదయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉట్లపల్లిలో అంబేద్కర్ జయంతి

**గుర్రంపోడు, ఏప్రిల్ 14, మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఉట్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ శ్రావణి శ్రీనుబాబు, ఉపసర్పంచ్ షేక్ అన్వర్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ అన్వర్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.

# గంట గోపాల్ రెడ్డి వర్ధంతి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 మన సాక్షి:**



మండల పరిధిలోని లింగాల గ్రామంలో గంట గోపాల్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి వారి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణ మాట్లాడుతూసమాజం కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన ప్రజా నాయకులు, సంఘ సేవకులు గంట గోపాల్ రెడ్డి , వారు చూపిన మార్గం, చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. ప్రజా సమస్యలపై పోరాడటం, పేదల సంక్షేమం కోసం పాటుపడటం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం. వారి ఆశయ సాధన కోసం మనమందరం కలిసి పనిచేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. గంట గోపాల్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి ఆలోచనలు, ఆశయాలు మనతోనే ఉన్నాయి. పదవుల కంటే ప్రజాసేవే ముఖ్యమని నమ్మిన నాయకుడు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు. అలాంటి మహనీయుని వర్ధంతి రోజున మనం ప్రతిజ్ఞ చేద్దాం. వారు కలలుగన్న సమాజం కోసం మన వంతు కృషి చెయ్యాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చయ్య, వార్డు నెంబర్లు రమణ ,సారిక, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి గాంధీ, మామిడి చంద్రం ,రణపంగ సైదులు, దుర్గయ్య ,వెంకన్న, సుంకరి నాగభూషణం, గుండు సుశీల, జూకూరి భాగ్యమ్మ, మామిడి రామన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి

**మాడుగుల పల్లి; ఏప్రిల్ 14; మన సాక్షి:**



భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత స్ఫూర్తిగా తీసుకోవాలి మంగళవారం మండల కేంద్రంలోని ఎంజేఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం లో వివక్షత్రలేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ నేటి పరిస్థితుల్లో ఏదో ఒకచోట వివక్షతలుకు జరుగుతున్నాయని ప్రపంచం మొత్తం అంబేద్కర్ దేవుడుల పూజిస్తున్నారని ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ కుటుంబాన్ని సైతం వదిలేసి జాతి కోసం భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడుద్దనే ఉద్దేశంతోనే రాజ్యాంగాన్ని రాసి అందించరాని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని అన్నారు న్యాయశాఖ మంత్రిగా పనిచేసి వయోజన ఓటు హక్కు అందరికి ఉండేలా చేసిన ఘనుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు ఎంజేఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు మండలం సలహాదారు చిట్యాల సురేందర్ దర్శనం శ్రీను గంట రవి బొంగరాల శ్రీనివాస్ శ్రావణ్ అమరారాపు తిరుమలేష్ శ్రీనివాస్ బొల్లికొండ సైదులు భరత్ జానయ్య పాల్గొన్నారు.

# కి త వారి గూడెం అంబేద్కర్ 135వ జయంతి



**గరిడేపల్లి ఏప్రిల్ 14 మన సాక్షి**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ మియా మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి చిత్తలూరు వీరస్వామి , వార్డు సభ్యులు బండారు సైదులు , బండారు అంజయ్య గ, యూత్ అధ్యక్షుడు అమరవరపు శివాజీ, వేణు, విక్కీ, అనిల్, గోపి, వివేక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పాల్గొన్న ప్రజలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చిరస్మరణీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్.

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..**

**చింతపల్లి ఏప్రిల్ 14 మన సాక్షి..**



భారతదేశాన్ని అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే తగ్గిందని దేవరకొండ ఎమ్మెల్యే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎక్స్ రోడ్ పై భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,వారన్నారు.

దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా సాధికారతకు మరియు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. వారు కనిపించిన హక్కుల తోనే బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు నేడు రాజ్యాంగ హక్కులను పొందుతున్నారన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైఉందన్నారు.

తెలంగాణలోని మన ఇందిరమ్మ ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతోంది.

సామాజిక న్యాయమే లక్ష్యంగా దేశంలోనే తొలిసారిగా మనం చేపట్టిన కుల గణన ద్వారా వనరులు మరియు అవకాశాలను జనాభా ప్రాతిపదికన అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి, ఇంటి యాజమానికి శు భాకాంక్షలు తెలిపారు.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా దేవరకొండ డివిజన్ పోలీస్ శాఖ అధికారులు నిర్వహించిన రోడ్డు భద్రత ప్రతిజ్ఞ 2026 కార్యక్రమంలో భాగంగా చింతపల్లి ఎక్స్ రోడ్ పై ప్రయాణికులతో ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో నాంపల్లి సిఐ రాజు , చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామ్మూర్తి , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పలు గ్రామాల సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ శాఖల అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 మన సాక్షి:**



మండల పరిధిలోని గూడెపుకుంట తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు తెలిపారు.గూడెపుకుంటా తండా గ్రామా పంచాయతీకి చెందిన లబ్ధిదారు జర్పుల శ్రీను ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో గూడెపుకుంటా తండా గ్రామా సర్పంచ్ గుగులోత్ లచ్చిరాం, మాజీ వైస్ ఎంపీపీ అని రెడ్డి వెంకటరెడ్డి ఇరువురు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదకు ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని రెండో విడత ఇందిరమ్మండ్ల కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గ్రామా కాంగ్రెస్ నాయకు లు పాల్గొన్నారు.

# దిర్శించర్ల అంబేద్కర్ 135వ జయంతి

**నేరేడుచర్ల ఏప్రిల్ 14 మన సాక్షి**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నేరేడుచర్ల మండలం దర్శించర్ల గ్రామంలో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ సర్పంచ్ బుర్రి సైదులు, కార్యదర్శి రమాదేవి, ఉపసర్పంచి నన్నేపంగా నరేష్, నాలుగో వార్డ్ కనకరాజుల రాంబాబు, ఏడవ వార్డు బొమ్మనపల్లి వినోద్, 9వ వార్డు జొన్నల గడ్డ సైదులు, 11వ వార్డు సత్తి కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు మోదాల వెంకట సైదులు, మార్కెట్ డైరెక్టర్ పడిగ పాటి సైదిరెడ్డి మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...

**చింతపల్లి. ఏప్రిల్ 14 మానసాక్షి..**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్నటువంటి ఉన్నటువంటి పురాతన దేవాలయాల్లో ఆనాటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడంతోపాటు రథోత్సవాన్ని జాతర కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నేటికిని ప్రతి పల్లెల్లో పూర్వ ఆచారాలను ఆచరించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని. భక్తులకు సూచించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్క యువకుడుముందుకు వెళ్లాలన్నారు. బావి భారత పౌరులే సమాజ నిర్దేశములని సూచించారు. యువకులుగ్రామ అభివృద్ధికి తోడ్పాటు నందించడంతోపాటు దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్ద మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, గుండ్లపల్లి నరసింహారెడ్డి, వింజమూర్ సర్పంచ్ యాచారం యాదగిరి గౌడ్, తేదే డు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ఎరుకల వెంకటయ్య గౌడ్, జిల్లా నాయకులు సమ్మిడి రవిశంకర్ రెడ్డి ,ముచ్చర్ల యాదగిరి,గ్రామ పెద్దలు వివిధ గ్రామాల భక్తులు పలు గ్రామాల సర్పంచులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**చివ్వెంల ఏప్రిల్ 14 మన సాక్షి:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పార్టీ కోశాధికారి సుంకరి హనుమంతురావు అన్నారు మంగళవారం అంబేద్కర్135 జయంతి సందర్భంగా గుంజలూరు గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ యువకులంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బొల్లికొండ గోపి.బోల్లేదు గోపయ్య. పెద్ది రాజశేఖర్. దొనకొండ వెంకటయ్య పెద్ది ఉపేందర్ మోలుగురి శ్రావణ్ . బొల్లికొండ మహేష్ వీరబోయిన వెంకన్న. రెడపంగి మదర్ బొల్లి గొండ మహేష్ గ్రామ ప్రజలు యువకులు తదితరు పాల్గొన్నారు

# న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం హర్షనీయం

**సూర్యాపేట ఏప్రిల్ 14 మనసాక్షి**




న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన ఏర్పరచడం తో పాటు అందులో ఉన్న లోటుపాట్లను కూడా కూలంకుశంగా వివరించడం హర్షనీయమని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ప్రముఖ రచయిత వై వై రెడ్డి యానాల (యానాల యాదగిరి రెడ్డి) రచించిన తొమ్మిదవ రచన న్యాయం– చట్టం– తీర్పులు – అమలు తీరు అన్న పుస్తకాన్ని ఆవిష్కరించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. చాలా సాధారణమైన భాషలో, అందరికీ అర్థమయ్యే విధంగా రచయిత తన రచనా నైపుణ్యంతో ప్రస్తుత న్యాయవ్యవస్థలో జరుగుతున్న తీరు తెన్నులను కళ్ళకు కట్టినట్టుగా వివరించారని ప్రశంసించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ పుస్తకాల చదవడం తగ్గిపోతున్న నేటి రోజుల్లో కూడా వ్యయ ప్రయాసలు తట్టుకొని తొమ్మిదవ పుస్తకం ప్రచురింపజేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతివారు పుస్తక పఠన అలవాటును పెంపొందించుకోవాలని అభిలాషించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సాహితీ వేత్త, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ యానాల యాదగిరి రెడ్డి అన్ని రచనల మాదిరిగానే న్యాయం –చట్టం –తీర్పులు –అమలు తీరు పుస్తకం కూడా మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. ప్రతివారు కూడా ఈ పుస్తకం చదివి న్యాయవ్యవస్థ గురించి క్షుణ్ణంగా తెలుసుకొని చైతన్యవంతులు కావాలని కోరారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసి, సభ నిర్వహణ చేపట్టి,పుస్తక సమీక్ష చేసిన ప్రముఖ పాత్రికేయులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ న్యాయం –చట్టం– తీర్పులు అమలు– తీరు గురించి సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సన్మానించగా అనంతరం రచయిత యానాల

యాదగిరి రెడ్డిని మిత్రులు, బంధువులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారు, ఉద్యోగ విరమణ పొందిన వారు, గ్రంథాలయ అధికారులు, వివిధ పోటీ పరీక్షల సంసిద్ధత కోసం గ్రంథాలయానికి వచ్చిన యువతీ యువకులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చింతపల్లి. ఏప్రిల్ 14 మనసాక్షి..**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలకు న్యాయం జరిగిందని నల్గొండ జిల్లా వైద్యాధికారి అధికారి డా. పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ఆకస్మిక తనిఖీ చేసి ,రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రంలో డా. బి. ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో భాగంగా ఆస్పత్రిలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ని వైద్యాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి,అంశాల వారిగా రివ్యూ చేయడం జరిగింది...వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓ. ఆర్. ఎస్ నిల్వలను ఉంచాలని ఆదేశించారు. మండలంలోని వైద్య అధికారులు, గ్రామాల్లో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీటి నగర్ డాక్టర్ వంశీకృష్ణ,ఏఎన్ఎంలు సూపర్వైజర్లు,, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్నలు పొందాలి



**సూర్యాపేట రూరల్,14 ఏప్రిల్, మనసాక్షి**

వ్యాపార రంగంలో వినియోగదారుల మన్ననలు పొందడానికి నాణ్యమైన ఉత్పత్తులు మెరుగైన సేవలు పారదర్శకత ముఖ్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ సర్పంచ్ గట్టు జ్యోతిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని టేకుమట్ల సమీపంలో మద్రాస్ ఫిల్టర్ కాఫీ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం పెంచేలా వ్యవహరించడం ద్వారా వ్యాపారభివృద్ధి సాధ్యమవుతుందని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆదిమల్ల హనుక్, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న ప్రముఖ వ్యాపారవేత్తపోలా రాధాకృష్ణ,,ఉప సర్పంచ్ దుండిగల శివాజీ వార్డ్ మెంబర్లు దాసరి శ్రీను, ఖమ్మం పాటి రమేష్, చింతల చేరి శ్రీనివాస్, బొడ్డు రాంబాబు, కళ్ళపల్లి పరశురాములు, సూరారపు పూలమ్మ, కల్లెపెల్లి మహేశ్వరి, గండమల్ల శిరీష, పాస్టర్స్ బిషప్, హైజాక్, బాబు, జోసెఫ్, రమేష్, సమాధానం, విజయరాజు, వికాస్, వేముల హనుక్, జాన్సన్,శ్యామ్, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి

**గరిడేపల్లి ఏప్రిల్ 14 మనస్సాక్షి**



గరిడేపల్లి మండల అన్ని గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఘనంగా నిర్వహి ంచారు మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, న్యాయనిపుణుడు మరియు ఆర్థికవేత్త. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయనను 'బాబాసాహెబ్' అని పిలుస్తారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ,గరిడేపల్లి మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న,సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి షేక్ యాకోబు, షెడ్యూల్ కులాల అధ్యక్షులు పిట్ట బాబు, బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జిలకర రామస్వామి,సిపిఐ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ జగన్, గ్రామ వార్డు మెంబర్ పిట్ట ధనమ్మ సైదులు,వార్డు మెంబర్ కొత్తపల్లి వెంకటయ్య, మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య,గరిడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు మంగతి సైదా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ కార్యదర్శి షేక్ మన్సూర్ అలీ, జై భీమ్ ప్రధాన కార్యదర్శి నకిరరేకంటి రవి, మాజీ వార్డ్ మెంబర్ పిట్ట జానమ్మ నరసయ్య,నందిపాటి భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల రవి, కార్మిక సంఘం జిల్లా మాదిగ అధ్యక్షులు పిట్ట గణేష్, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్, గణేష్,మాతంగి గోపి బాబు, గరిడేపల్లి మండల మచ్చ హుస్సేన్, బుడిగ లాజర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్, మచ్చ పావులు, మచ్చ నాగార్జున, పిట్ట నాగరాజ్, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగార్జున,మచ్చ గురేష్, పిట్ట రామకృష్ణ,మచ్చ విష్ణు, పిట్ట వెంకటేష్,మాతంగి దావీదు, సర్వారం పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు,మచ్చ నాగరాజు, మచ్చ వేణు డీజే, మచ్చ నాగార్జున, మాతంగివెంకట్, బొజ్జ వెంకటేష్, మాచర్ల వీరస్వామి,కొత్తపల్లి పెద్ద ముత్తయ్య, ఆలంపల్లి రాము, నందిపాటి చిన్న లచ్చయ్య,నంద్రు రాజారత్నం, బుడిగ చక్రవర్తి, శ్రీకాంత్, మాతంగి రాములు, మచ్చ నాగేంద్రబాబు, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు గడ్డం శ్రీదేవి, మాతంగి ప్రదీప్,కొత్తపల్లి మైసయ్య,ధనుష్, మహిళలు మరియు విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఓయూ నూతన పరిపాలన భవనంకు అంబేద్కర్, పూలే పేరు పెట్టాలి

**నాచారం,ఏప్రిల్14,మన సాక్షి:**



ఉస్మానియా యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనానికి అంబేద్కర్ పూలే పేరుపెట్టాలని, అదేవిధంగా వారి పేరు మీద ఫెలోషిప్లను కూడా అందజేయాలని ఓయూ జేఏసీ చైర్మన్, పీహెచ్డీ స్కాలర్ కొత్తపల్లి తిరుపతి కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిబిఎస్ఏ అధ్యక్షులు నలగంటి శరత్, బహుజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు వేల్పుల సంజయ్, టిఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్ పాల్గొన్నారు. ఈ మేరకు ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో 135 వ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ 100 కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ వద్ద ప్రభుత్వం నిర్మించబోయే జగ్జీవన్ రామ్, అంబేద్కర్ నాలెడ్జ్ పార్క్ ను విద్యార్థులుగా స్వాగతిస్తున్నామని, ఈ నాలెడ్జ్ సెంటర్ ను నిర్మించడానికి పూనుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ నరసింహ, డిబిఎస్ ఏ నాయకులు జంగిలి దర్శన్, మధు, ఓ యూ జెఏసి మరియు ఎన్ టీవీఎస్ ప్రెసిడెంట్ చరణ్, ఓయూ జేఏసీ అధికార ప్రతినిధి దరువు రమేష్, ఓయూ జేఏసీ నాయకులు రాజేందర్, ప్రవీణ్, సంజీవ్, అరుణ్,కరుణాకర్, ఉదయ్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మేడ్చల్, ఏప్రిల్ 14 మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి అద్రస్‌పల్లిలో జై భీమ్ సంఘం అధ్యక్షుడు గ్యార జహంగీర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జాము రవి, స్థానిక కౌన్సిలర్లు ఆది అజయ్ కుమార్, పులి ప్రభాకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... పటేల్--పట్వారి వ్యవస్థల కాలం ముగిసిందని, నేటి సమాజంలో అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం లభించడానికి డా. బి.ఆర్.అంబేద్కర్ కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. యువత చదువులో రాణించి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చి, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. తదనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో

జై భీమ్ సంఘం సభ్యులు, యూత్ అధ్యక్షుడు గ్యార దురేశ్, మహిళా సంఘాలు, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాతకు నివాళి

**కంగ్టి, ఏప్రిల్ 14, మన సాక్షి :-**



రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కంగ్టి మండల వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఎన్నోకష్టాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన అంబేద్కర్ ఆదర్శప్రాయుడన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త అని కొనియాడారు. యువత జెండాలతో జైబీమ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు తీశారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# మజ్జిగ పంపిణీ




**నాచారం,ఏప్రిల్14,మన సాక్షి:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవ సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నాచారం డివిజన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జయంతి వేడుకల నేపథ్యంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆర్జేఎంఆర్ సేవా సంస్థ చైర్మన్ రాగిరీ మోహన్ రెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తాపానికి మజ్జిగ అందించడంపై మోహన్ రెడ్డిని పలువురు నేతలు అభినందించారు.



వెంకటేశ్వర రావు నగర్ డివిజన్ లో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.

# చలివేంద్రం ఏర్పాటు

**మేడ్చల్, ఏప్రిల్ 14 మన సాక్షి**



: మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధి లక్ష్మాపూర్‌లో రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ యువనాయకుడు క్యాతం మధు క్రిష్ణ ముందడుగు వేసి, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహాన్ని తీర్చేందుకు తెలుగు తల్లి చౌరస్తా (రింగురోడ్డు) వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ ఛైర్మెన్ జాము రవి, స్థానిక కౌన్సిలర్లు శ్రీవాణి, సరితలు, దాత మధు క్రిష్ణతో కలిసి ప్రారంభించారు. ప్రజలకు త్రాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిజెర్ యూత్ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, 3,5 వార్డుల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి,మర్యాల వీరేశం, వైద్యనాథ్, బండి రవి, నర్సింగ్ రావు, లక్ష్మణ్, సాయి శ్రీనివాస్ చారి, ఉదయ్ చారి సురేష్, ఎల్లం, నరేష్, గోపాల్, నర్సింహులు, వెంకటేష్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరుడుచర్ల డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ 135వ జయంతి



**ఏప్రిల్ 14 మన సాక్షి నేరేడుచర్ల**

మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కమిటీ నిర్వహకులు రాపోలు నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో హుజుర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గొప్పతనం గురించి చాటి చెప్పారు అదేవిదంగా రోడ్డు ప్రమాదాల నివారణ రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రతి పౌరుడు రహదారి నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది

ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సూరిగి సైదులు, రవీందర్ కమిషనర్ నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు పోరెడ్డి శ్రీలత దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్ ఖలీమ్ షేహనాజ్ హుస్సేన్ పోకబత్తిని శేఖర్ ధనుంజయ నాయుడు పాలకవీడు, ఇంజమూరి కాటయ్య జనసేన జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు

# కురిజలలో అంబేద్కర్ జయంతి

**రామసముద్రం ఏప్రిల్ 14 మనసాక్షి**



రామసముద్రం మండలం కురిజల గ్రామ పంచాయతీ కురిజల గ్రామంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ అమలు చేసినసంస్కరణ,సేవలు కొనియాడారు. జై భీమ్, జై జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ అంబేద్కర్ జయంతి విచ్చేసిన వారికి టిడిపి నాయకురాలు భూలక్ష్మి కేక్ కట్ చేసి స్వీట్ లు పచ్చి పెట్టారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ జడ్పీటీసీ ముని వెంకటస్వామి, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి,శంకర నాయుడు, స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**కంగ్టి, ఏప్రిల్ 14, మన సాక్షి :-**



సామాజిక వివక్ష లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ సమీర్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో అన్ని రంగాల్లో సమానత్వం ఆర్థిక స్వావలంబన సాధ్యమైనప్పుడే మహనీయులు త్యాగాలకు విలువ ఉంటుందని సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి అన్నారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని,తడ్కల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం సలహాదారుడు గైని జైపాల్, సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి అంబేద్కర్ జెండాను ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గైని భూమయ్య, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, కార్యదర్శి డేవిడ్, ప్రధాన కార్యదర్శి, అంబటి సాయిలు,ఉప సర్పంచ్ సమీర్, కార్యదర్శి జ్ఞాన్ దేవ్,గ్రామ పెద్దలు వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు. సర్పంచ్లు మాజీ సర్పంచ్లు గ్రామ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ 135వ,జయంతి

**శేరిలింగంపల్లి 14 ఏప్రిల్ మన సాక్షి**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నల్లగండ్ల డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది కాలనీవాసులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవలు అందించారు వారు ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు అందరివాడుగా వెలుగొందినా గొప్ప నాయకుడని తెలియజేశారు వారు రచించిన రాజ్యాంగం ఇతర దేశాలు కూడా అనుసరించడం జరిగింది తను ఒక న్యాయవాదిగా, శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా ఎన్నో రంగాలలో ఉండి ప్రజల కోసం ఎంతగానో కృషి గొప్ప మానవతావాదని కొనియాడారు కార్యక్రమంలో మహాదేవ్, శివ, రాజు, వెంకటేష్, రఘు, మరియు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలి

**నాచారం,ఏప్రిల్ 14, మన సాక్షి:**



అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకొని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలి అని మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు కొంగరి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగరి శంకర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు కొనసాగే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా మాదిగ హక్కుల దండోరా పని చేస్తుందని తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ఆయన ఎన్నో హక్కులు కల్పించారని అన్నారు. రిజర్వేషన్ల ద్వారా సామాజిక సమానత్వం ఐక్యతను పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆ బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపోలో అంబేద్కర్ జయంతి

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 14 మనసాక్షి**



డా. బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను కుషాయిగూడ డిపోలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి. వేణుగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నవభారత రాజ్యాంగ నిర్మాతఆయన కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు, ఈ దేశ తలరాతను మార్చిన గొప్ప దార్శనికుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి రవికిరణ్, నర్సింగ్ రావు, కౌసల్య, రోజా, షర్మిల, మంజు వాణి, వనిత, ప్రెసిడెంట్ చక్రం మోహన్, ఎస్సీ ఎస్టీ సెక్రటరీ పండరి, రామకృష్ణ, సుగుణాకర్, దయానంద్, రాజు, బీసీ గౌరవ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, బిసి సంఘ అధ్యక్షుడు ఉపేందర్, వి సురేందర్, దుర్గేష్ మెకానిక్లు, డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రతిజ్ఞ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**




అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరయవ్, అలైన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగ దారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడిందన్నారు.

ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ లు సూచించారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించ డమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత, సత్య యాదవ్,సి ఐ.శివ శంకర్, ఆర్టీవో మేఘా గాంధీ, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, పురుషో త్తం, కృష్ణ చైతన్య, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**వెల్దండ ఏప్రిల్ 14 మన సాక్షి:**



రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై కురుమూర్తి అన్నారు. ప్రమాదాలపై ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, నాయకులపై ఉందన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ పార్టీల నాయకులు, వాహనదారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలను వాహనదారులు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ప్రజలందరూ రోడ్డుపై తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం మూలంగానే తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, కేసమల్ల కృష్ణ, సర్పంచులు మొక్తాల రమేష్, శ్రీను నాయక్, గన్య నాయక్, అరుణ్ నాయక్, భాగ్యమ్మ ఫూల్ సింగ్ నాయక్, నాయకులు పుల్లయ్య, కడారి శ్రీను, రమేష్, గుద్దేటి కష్టాల్, బడక రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి








హాస్పిటల్ ఎదుట బంధువుల ఆందోళన

**కరీంనగర్ ఏప్రిల్ 14, మనసాక్షి :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో దారుణం చోటుచేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం శత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ షహ్నాబి (60) గుండె నొప్పితో బాధపడుతూ వైద్యం కోసం శుక్రవారం కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ లో చేరింది. చికిత్స పొందుతూ మృతి చెందింది. దాంతో వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ షహ్నాబి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు హార్ట్ కి స్టంట్ వేయాలని సూచించారు. దింతో ఆరోగ్య శ్రీ కార్డు మీద హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకున్న వైద్యులు ట్రీట్మెంట్ స్టార్ట్ చేసి వైద్యం అందించారు. షహ్నాబి హాస్పిటల్ లో అడ్మిట్ అయినప్పటికీ నుంచి యూరిన్ లో రక్తం వస్తుందని కుటుంబ సభ్యులు వైద్యులకు తెలిపారు. వైద్యులు సమస్య ఏమి లేదంటు స్టంట్ వేస్తే సరిపోతుందాంటూ

మంగళవారం ఉదయం గుండెకు స్టంట్ వేసినట్లు తెలిపారు. వైద్యం వికటించి స్టంట్ వేసిన కొద్ది క్షణాల్లోనే షహ్నాబి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. షహ్నాబి మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు తెలుపకుండానే మళ్ళీ 30,000 వేల రూపాయల మందులు తీసుకొని రావాలని వైద్యులు తెలిపారు. ఆరోగ్య శ్రీ కార్డు మీదనే వైద్యం అందిస్తామన్నా హాస్పిటల్ యాజమాన్యం మళ్ళీ డబ్బులు ఎందుకని అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వైద్యులను నిలదీయడంతో ఈ వ్యవహారం బయట పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దింతో కుటుంబ సభ్యులు బంధువులతో కలసి హాస్పిటల్ ఎదుట బైటయించి ఆందోళన చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుని హాస్పిటల్ ని సిజ్ చేయాలనీ డిమాడ్ చేస్తున్నారు. మృతురాలికి భర్త జాఫర్ ముగ్గురు కొడుకులు ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**



నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి దామరగిద్దకు చెందిన సబేరా బేగం ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు. డిటి పంచనామా నిర్వహించి, సబేరా బేగం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేసే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, రవాణా చేయడం లేదా ఇతరులకు విక్రయించడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజలు ఇలాంటి అక్రమాల గురించి సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్ఐ తెలిపారు.

# వన్య ప్రాణుల దాహార్తిని తీరుస్తున్న అటవీశాఖ

**శివంపేట ఏప్రిల్ 14 మన సాక్షి**




ప్రతి సంవత్సరం వేసవికాలం సందర్భంగా ఫిబ్రవరి నెల నుండి మే నెల చివరి వరకు ఆటవిశాఖ ఆధ్వర్యంలో ఆటవి జంతువులకు దాహార్తిని తీర్చడం జరుగుతుందని శివంపేట ఆటవి సెక్షన్ అధికారి శ్రీధర్ చార్యులు చెప్పారు. ప్రస్తుతం సంవత్సరానికి గాను శివంపేట సెక్షన్ పరిధిలోని 10 సాసర్ ఫీట్స్ యందు. నీటి వసతిని కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు ద్వారా నీటిని నోరులేని మూగజీవాలకు ఒక దాహార్తిని తీర్చడం జరుగుతుందని శివంపేట ఆటవి సెక్షన్ అధికారి శ్రీధర్చార్యులు చెప్పారు. అటవీ శాఖ వారు మూగ జంతువుల కోసం నీటిని ఆటవి ప్రాంతంలో సరపర చేసి ట్యాంకర్ల ద్వారా వెళ్తున్న చేస్తున్న కార్యక్రమాలను వన్య ప్రాణుల కోసం నీటిని దహార్తిని తీర్చడం చేస్తున్న వలన గ్రామాల ప్రజలు ఆటవి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

# ఊరుకొండపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఊర్కొండ, ఏప్రిల్ 14,మన సాక్షి**



మండల పరిధి లోని ఊరుకొండపేట గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణం లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో గొప్ప నాయకుడిగా నిలిచారు. ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, సమానత్వం, న్యాయం, మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుమని రవీందర్ గౌడ్,నాయకులు మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్, మ్యకల శ్రీనివాసులు ,అరవింద్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కైసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ నాయకులు అంబేత్కర్ యువజన సంఘం నాయకులు సిద్దు,శ్రీశైలం, మల్లేష్, ఆంజనేయులు, నాగరాజు యువజన సంఘం నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి జలాశయం నిర్మా ణంతో కల్వకుర్తి ఎడారే

**వెల్దండ ఏప్రిల్ 14 మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుడుతున్న గొల్లపల్లి జలాశయం నిర్మాణంతో కల్వకుర్తి ప్రాంతం ఎడారిగనే మారిపోతుందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడరు. గొల్లపల్లి జలాశయం చేపడితే.. కేఎల్ డి-82 చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడం కుదరదన్నారు. ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, తక్షణమే జలాశయం నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ఊసేత్తని ప్రభుత్వం.. కొత్త ప్రాజెక్టుల పేరుతో డబ్బులు దండుకునేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర ఏపీ సీఎం 2001లో నని కేవలం లేఖరాలకు ఇచ్చి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లపల్లి జలాశయ నిర్మాణాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఈ ప్రాంత రైతన్నల పక్షాన రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, నాయకులు నిరంజన్, శంకర్ నాయక్, అల్వాల్ యాదవ్, రాజు, సామేల్, కొండల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు ఘనంగా బహుమతుల ప్రదానం


**వెల్దండ ఏప్రిల్ 14 మన సాక్షి:**



మండల పరిధిలోని కొట్ర గ్రామంలో భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ (కొట్ర ప్రీమియర్ లీగ్) పోటీలు గ్రామంలో క్రీడా ఉత్సాహాన్ని రగిలించాయి. ఈ లీగ్‌లో పలు జట్లు పాల్గొని ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో ప్రేక్షకులను అలరించగా, చివరికి లెవెల్ బుల్లెట్స్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ఈ జట్టు కప్‌ను కైవసం చేసుకుంది. విజేత జట్టుకు గ్రామ సర్పంచ్ శారద చెన్నయ్యలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇలాంటి పోటీలు గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నమ్మ రాములు, వార్డ్ మెంబర్లు మల్లేష్, సంధ్య చంటి,గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పర్వతాలు, మధు, అభిజిత్, జగన్, శ్రీకాంత్, మారి సైదులు, శివ, కొప్పు శివ, చందు, కైఫ్, విష్ణు గణేష్ శ్రీకాంత్ శివ మల్లేష్, నిర్వాకులు చంటి, అంజి,ఇతర జట్ల క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ సి పి వన్ బేస్ వర్క్ షాప్ లో అంబేద్కర్ జయంతి

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 14 మన సాక్షి**



మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా రామగుండం 3 ఏరియా ఓ సి పి వన్ బేస్ వర్క్ షాప్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దళిత రత్న అవార్డు గ్రహీత ఎస్సీ,ఎస్టీ సీనియర్ నాయకులు రేణిగుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**



జిల్లా కేంద్రంలో శ్రీఅయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహిం చారు .సందర్బం గా మంగళవారం అఖిల బారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,కాకర్ల సురేష్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్యఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఏర్పా టు చేసిన చలి వెంద్రాన్ని మున్సిపల్ చేర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ ప్రారంబించారు. ఈసంద ర్బంగా ఆమె మాట్లాడుతు గత 18సంవ త్సరాలనుండి చలివెంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడంతో కాకర్ల భీమయ్య సేవలు అభినంద నీయం అని పేర్కొన్నారు సమాజంలో మనిషిగా జన్మించినందుకు సాటి మానవులకు తనవంతుగా సేవా చేసినప్పుడే పేరు ప్రఖ్యాతులతో పాటు గుర్తింపు లభిస్తుందని అన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు కాకర్ల బీమయ్యాలా స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాగురావ్ నామజీ, మున్సిపల్ వైస్ చేర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్స్ లర్ కాకర్ల నారాయ ణమ్మ, గందే చంద్రకాంత్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, ఉట్కూరు మాజీ సర్పంచ్ బాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మోసట్ జ్యోతి రాజు బిర్ యస్ పట్టణ అధ్యక్షుడు విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిశ చూపిన మహనీయుడు అంబేద్కర్

**శివంపేట ఏప్రిల్ 14 మన సాక్షి**



మన దేశానికి దిశా చూపిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చెప్పారు శివంపేట మండలంలోని కొంతనపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి సంఘం నాయకులు సత్యనారాయణ సీఈవో మధు సంతోష్ కుమార్. మండల కేంద్రమైన శివంపేటలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటేశం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు లేచి ఘనంగా నివాళులర్పించారు శివంపేట్ లో సంఘం నాయకులు ఎర్ర పోచయ్య. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా దళితులు నివాళులర్పించారు. ఉసిరిక పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షులు నీరుడి కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం షేక్ అబ్దుల్ అజీజ్. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కిషన్. జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు. గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్. గ్రామ ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి. వివిధ పార్టీల నాయకులు మర్రి కృష్ణారెడ్డి తుమ్ కృష్ణారావు.. చిన్న గొట్టిముక్కల గ్రామంలో సర్పంచ్ ఎస్ నారాయణరావు ఉప సర్పంచ్ పాపయ చారి. వివిధ పార్టీల నాయకులు బల్కంపేట వీరస్వామి నరేందర్ నువ్వుల దశరథ.. గోమారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఉప సర్పంచ్ పి శ్రీధర్ రెడ్డి కుమ్మరి ఆంజనేయులు నాగరాజు యాదవ్ కా ముని శ్రీనివాస్. ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఆ గ్రామాల్లోని అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సర్పంచ్ సహాయం

**వెల్దండ ఎప్రిల్ 14 మన సాక్షి**



: ఇబ్రహీంపట్నం లోని గురుకుల కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ (ఎంపీసీ)మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోతేపల్లి గ్రామ విద్యార్థిని ఎనుముల హాసినికి 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది.దీంతో ఆ గ్రామ సర్పంచ్ తగుళ్ళ కొండలు యాదవ్ పై చదువులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతిగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విద్యార్థినిని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు పై చదువులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మహేష్, శ్రీకాంత్, వావిళ్ళ కొండల్ యాదవ్, ఉడుత శివ యాదవ్, నాయకులు యాదయ్య, శ్రీను, దశరథం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ ఏప్రిల్ 14 మన సాక్షి:**



నందన పరిధిలోని రాజు గ్రామానికి చెందిన దుబ్బ బాలయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ రూ. 3 వేలు, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ రూ. 3 వేలు, గుత్తి వెంకటయ్య రూ. 2 వేలు, నాగులు నాయక్ రూ. 2 వేలు, వార్డు సభ్యులు దుబ్బ రామార్జున్ రూ. 3 వేల రూపాయలు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకమళ్ళ రాజు, వార్డు సభ్యులు రమేష్, గుత్తి జంగయ్య, దుబ్బ కృష్ణయ్య, రాజు నాయక్, నిరంజన్, దుబ్బ శివ ,గుత్తి రమేష్, రాజశేఖర్ ,రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడో రోజుకు ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మె

**జహీరాబాద్, ఏప్రిల్ 14,మనసాక్షి**



విద్య శాఖలో ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. జహీరాబాద్ డివిజన్ కార్యాలయం ముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని ఈనెల ఎనిమిదో తేదీ నుంచి ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీఎస్ఈబి రూల్స్ ను తమకు కూడా అమలు చేయాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. తమ సమ్మెకు రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాల మద్దతు లభిస్తుందన్నారు.

## వాడ వాడల భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**రామసముద్రం ఏప్రిల్ 14 మనసాక్షి**





అన్నమయ్య జిల్లా డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రం మరియు పలుగ్రామాల్లో
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు గజమాల వేసి నివాళులు అర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సేన
అనంతరం వీరు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్
భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136 వ జయంతి సందర్భంగా ఆయనకు మా హృదయపూర్వక ఘన నివాళులు.
అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన మహోన్నత పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తి.
సమాన హక్కులు, స్వేచ్ఛ న్యాయం అనే విలువలు ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే సాధ్యమవుతాయి.
ఆయన ఆశయాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతాము
అని వీరు తెలిపారు.
జయ భీమ్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
ఈ కార్యక్రమం లో మండల మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,మాజీ జడ్పీటీసీ శివశంకర్, రాజేష్ స్వామి,దళిత నాయకులు కృష్ణప్ప, భాస్కర్,అరికల రామాంజులు, అంబరీష్,తిరుమలరెడ్డిపల్లె టీచర్ నరసింహులు,నరసింహులు మెకానిక్ వెంకటేష్ మంజునాథ్, సోమశేఖర్ సుబ్రహ్మణ్యం, గంగాధర్ చలపతి, చంద్రప్ప, పరమేష్
పలుగ్రామాల్లో పాల్గొన్న వారు రైస్ మిల్ వెంకటరమణారెడ్డి,మాజీ జడ్పీటీసీ మునివేంకటస్వామి రెడ్డెప్పనాయుడు,కోవాకృష్ణమూర్తి, నల్లచిన్నేపల్లె లోకనాథ్ రాజు,డాక్టర్ జి శివకుమార్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ గౌతమి, మహిళా పోలీస్ శారధమ్మ, శ్వేత మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్, మట్లవారిపల్లె వేణుగోపాల్,శంకర నాయుడు,కురిజల భూలక్ష్మి,అమర, తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత చికిత్స శిబిరం.

**బీర్కూర్ (మన సాక్షి ) ఏప్రిల్14.**



బీర్కూర్ మండలంలో మంగళవారం రోజున బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నంత పాఠశాల బీర్కూర్ లో శ్రీకుతి హాస్పిటల్ బాన్సువాడ, సహకారంతో ఉచిత వైద్య చికిత్స శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్యులు వివిధ రకాల వ్యాధులపై పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలుపుతూ ఆరోగ్యమే భాగ్యం అని సూచించారు, అనంతరం సర్పంచ్ ధర్మ తేజ డాక్టర్ మన్నే సాయిలు, డాక్టర్ సౌజన్య బహుజన ఉద్యోగ సంఘం వారికి శాలువా తో ఘనంగా సత్కరించారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ఈ సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఉద్యోగులు, అఖిల్ అహ్మద్,
క్యా కయ్య, రచయ్యా, పిరయ్య, దండు సాయిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో లారీ బోల్తా



**నేరేడుచర్ల ఏప్రిల్ 14 మనసాక్షి**

నేరేడు చర్ల పట్టణంలో సోమవారం రాత్రి తెల్లవారుజామున 3గంటల సమయంలో రింగు రోడ్డు సమీపంలో కోదాడ నుంచి ధాన్యం లోడుతో మిర్యాలగూడ వెళ్తున్న డి సి ఎం జిప్సం లోడుతో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి బోల్తా పడినది. ఈ ప్రమాదంము సోమవారము వేకువ జామున జరగడము వలన మరియు జన సంచారము లేకపోవడము వలన ఎవరికి ఏ హాని జరగలేదు. నేరేడుచర్ల పట్టణ పోలీస్ లు కేసు నమోదు చేసినారు.

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ఏప్రిల్ 14 మనసాక్షి**




బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రాలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు. ల

అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు.

తదుపరి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు, చార్టులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, నాయకులు , చింతలపాటి చిన్న శ్రీరాములు, జేడి బిక్షం, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ సంక్షోభం పై సమర శీల ఉద్యమాలు

**నల్లగొండ ఏప్రిల్ 14 మనసా క్షి.**



భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశీల రైతాంగ ఉద్యమాలు చేయాలని, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డిలి నల్లగొండ రైతంగానికి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు నల్లగొండలోని ఏచూరి గార్డెన్లో నల్లగొండ జిల్లా రైతు సంఘం 24వ మహాసభలు జరిగాయి. రాష్ట్రంలో పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్లలో, యూరియా అమ్మకం యాప్ లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను లను కలుపుకొని ఉద్యమం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.

?తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు. దేశవ్యాప్త రైతు ఉద్యమ అనుభవాలను, ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిణామాలను వివరించారు. గత మూడేళ్లలో మండలాల వారీగా జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, కార్పొరేట్ శక్తుల చొరబాటుపై మరియు నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించి వెంట వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే మూడేళ్ల కాలానికి చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసేందుకు జిల్లా రైతాంగం సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు.

మహాసభలో సంఘం నాయకులు వి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , బండా శ్రీశైలం, కందాల ప్రమీల, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చలకని మల్లయ్య, కత్తి శ్రీనివాస్ రెడ్డి, అయితరాజు నరసింహ, మారయ్య, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**గరిడేపల్లి ఏప్రిల్ 14 మనసాక్షి**



రాయన గూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు చేయడం జరిగింది . ఎమ్మార్వో మాట్లాడుతూ అంబేద్కర్ మహిళల గురించి చట్టాలను రూపొందించాడు అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని చదువుతూ పోరాడాలని అజ్ఞానం కాకుండా విజ్ఞానంతో మెలగాలని ప్రతి ఒక్కరూ మంచి నడవడికతో ముందు ఉండాలని కోరారు

సిఐ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించడం వల్లనే ఈనాడు బడుగు బలహీన వర్గాల వారు ప్రతి ఒక్కరికి రాజ్యాంగ పలాలు అందుతున్నాయి అదేవిధంగా రోడ్డు భద్రత కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ బైక్లు అయితే హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని కార్లు అయితే సీట్ బెల్ట్ కచ్చితంగా పెట్టాలని ప్రతి ఒక్కరిని దేవుడు మనకు ఇచ్చిన ఆరోగ్యంతో మనం మంచిగా ఉండాలని ప్రమాదాలు జరగకుండా ఉండాలని తప్పక రోడ్డు భద్రత పాటించాలని కోరుచున్నాము ఎస్ఐ మాట్లాడుతూ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అమలుచేబట్టి ప్రతి ఒక్కరం ఆ కులాల వారు సంబంధించి అందరూ అనుసరిస్తున్నాము అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఇంట్లోంచి బయటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకొని బైకుల మీద రావాలని సీటు బెట్టు పెట్టుకొని కార్లలో తిరగాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు అరికట్టగలము ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గడపెల్లి మండల ఎమ్మార్వో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ గ్రామ సర్పంచ్ గుండు రామంజి గ్రామం మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవదానం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కడప వీరయ్య అంబేద్కర్ కమిటీ మాజీ కార్యదర్శి కడప పెంటయ్య గారు రాణి గూడెం గ్రామ కార్యదర్శి సునీత ఫీల్డ్ అసిస్టెంట్ సునీత ఆశ వర్కర్లు కడప నాగమణి ఇరుగు సరిత వార్డు మెంబర్లు అమరారపు కర్ణాకర్ అమరారపు శ్రీకలా బాబు గుండు ఉష పెడమర్తి ఈశ్వరమ్మ రాచమల్ల శ్రీకాంత్ కాంపాటి రాజు అంబేద్కర్ కమిటీ సభ్యులు పట్టా మైసయ్య అదురు సుధాకర్ కడప సాయికుమార్ ధారా వెంకన్న వెంకటేశ్వర్లు కడప జైపాల్ గుండు నరేష్ గుండు అశోక్ గుండు నాగేంద్రబాబు దోసపాటి సైదమ్మ గుడి గుండ్ల ధనలక్ష్మి మల్లంపల్లి మంగమ్మ పిడమర్తి తిరపమ్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించినారు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదుగుల మల్లేపల్లి లో రథోత్సవ వేడుకలు



**చింతపల్లి. ఏప్రిల్ 14 మనసాక్షి.**

చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లెపల్లి గ్రామంలో శ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగ యువకులు ఎంతో ఉత్సాహంగా స్వామివారి రథాన్ని లాగారు. గత వారం రోజుల నుండి స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలతో భక్తిశ్రద్ధలతో ఎంతో ఉత్సాహంగా, స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించడంతోపాటు, వివిధ సంస్కృత కార్యక్రమాలు, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఎంత ఉత్సాహంగా స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను తిలకించేందుకు విచ్చేశారు. దాతల సహకారంతో ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, ఉప సర్పంచ్ , వేద పండితులు, గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

## ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన జ్ఞాని.. అంబేద్కర్

**వెల్దండ ఏప్రిల్ 14 మన సాక్షి:**



ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన జ్ఞాని, ఆకాశపుటంచులు దాటిన కీర్తి పతాక శీర్షిక డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే, వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సంఖ్యలన్నీ నిస్తేజమై, నిర్వీర్యమై అబద్దాలతో నిండిన వేళ.. సత్య పూర్ణమైన గణాంకాలను పేర్చి రాజ్యాంగ హక్కుల్ని రూపొందించాలని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఈదులపల్లి అనిల్ కుమార్, మంగళగిరి సత్యం, నాయకులు పుల్లయ్య, కిష్టాల్, ముదిగొండ రమేష్, కొండయ్య, మట్ట భరత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోదావరిఖని ఏప్రిల్ 14 మన సాక్షి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక శివాజీ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బీజేపీ నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఎస్ సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మతాంగి రేణుక ఈదునూరి మల్లేష్ అడ్డురి రాజేష్,బీజేపీ జిల్లా నాయకులు పెద్దపల్లి రవీందర్, మహావది రామన్న, మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, కొమ్ము శ్రీనివాస్, అరిగెల శ్రావణ్, దాసరి శ్రీనువాస్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 11వ డివిజన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 14 మన సాక్షి**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు స్థానిక 11 వ డివిజన్ సంజయ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కారంగుల రమ్య, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విజయ్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బస్తి వాసులు జీడి కుమార్ , అడ్డూరి రాములు, మారపెల్లి రవికుమార్ , బూడిద రమేష్ చల్లూరి లక్ష్మీనారాయణ,వేల్పుల రవీందర్, రేణికుంట్ల శివశంకర్, సిరికొండ సది లంక సదయ్య, గడ్డం శంకర్ గ గడ్డం శ్రీనివాస్, పులిపాక రవికుమార్, కొర్రి రవి ఆరెపెల్లి నెల్సన్, చేరాలు ,బుర్రి సది, కాసిపేట స్వామి,,మాట్ల శంకర్, పులిపాక రవీందర్, లంక పోషం, కలువల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

**గోదావరిఖని ఏప్రిల్ 14 మన సాక్షి**




స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల కు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచారు. శాతవాహన యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ, బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలో పీజీ కళాశాలకు చెందిన ఎంసీఏ విద్యార్థి కే. భవాని మొదటి బహుమతి, ఎంబీఏ విద్యార్థి జీ దయాకర్ ద్వితీయ స్థానాన్ని పొందారు. అలగే వక్తృత్వ పోటీలో ఎంబీఏ విద్యార్థులు అలుగువెల్లి ఉభయ రెడ్డి మొదటి బహుమతిని, కె గీతాంజలి రెండవ బహుమతిని గెలుచుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, రిజిస్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ ఓ ఎస్ డి టు విసి డాక్టర్ హరికాంత్ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కే పద్మావతి, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. మనోహర్ అధ్యాపకులు డాక్టర్ యాట ప్రసాద్, డాక్టర్ రవి,శ్యాం కుమార్, జ్యోతి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, రవీందర్, రమ్యశ్రీ,అనిల్ కుమార్ లు అభినందించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**శివంపేట ఏప్రిల్ 14 మన సాక్షి**



బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్కరు కొనసాగించవలసిన అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు ఉసిరిక పల్లి గ్రామంలో ఒక 100 35 బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి. జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నేత రాజ్యాంగ సృష్టికర్త అని కూడా ఆయన చెప్పారు మన దేశానికి దిశా చూపిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ బాబా సాహెబ్ అరుగు జాడలు ఉన్నాడా వలసిన అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ చెప్పారు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ అధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వారిలో శివంపేట మండల తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వీరుడు కృష్ణ. నీరుడి కృష్ణ. జిల్లా ఉపాధ్యక్షులు నీరుడి బాలరాజ్. గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్. గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులు అశోక్ షాదుల్లా వేణుగోపాల్ వేణు కుమార్ శ్యామ్ రావు ప్రసాద్ ప్రవీణ్ గణేష్ దశరథ ప్రభాకర్ మల్లేశం ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి. వివిధ పార్టీల నాయకులు మర్రి కృష్ణారెడ్డి. తూమ్ కృష్ణారావు. సంఘం నాయకులు మాజీ సర్పంచ్ బాబురావు పోతరాజు బలేష్ గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

**గోదావరిఖని ఏప్రిల్ 14 మన సాక్షి**



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతో త్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ,హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు. స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయశీ జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమానశీ ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులశీదరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు.

రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ . అంబేద్కర్ దని అన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నుందుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్పూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నశీదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు.

**అరైవ్ - అలైవ్ కార్యక్రమం**

పోలీస్ శాఖ ఆద్వర్యంలో సభా ప్రాంగణంలో అరైవ్ -- అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు ,
ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాశీపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,పోషశీ , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ సంఘం ఆధ్వ ర్యంలో.. జయంతి వేడుకలు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో మంగళ వారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా అంబేద్కర్ కళాభవన్ లో ఆయన చిత్రపటానికి,చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంక్షేమ సంఘశీ నాయకులు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశయా సాధన కోసం, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం అంటరానితనం పై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అని అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ వినీత్ అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం లో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు టీ. ఆశప్ప, ఎస్.విజయ్ కుమార్, ఎల్లేరి సత్యనారాయణ, కృష్ణ, బుల్లెట్ రాజు, సూర్య కాంత్, అనిల్, భీమ్ రాజు, డీలర్ లక్ష్మణ్, రమేష్, ఈశ్వరమ్మ, హన్మంతు,వివిధ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ::**


రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో లోని అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి క్రమస్ క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతూ జ్ఞానమే ఆయుధంగా, పోరాటమే మార్గంగా, అణ గారిన వర్గాల ఆశాజ్యోతి గా వెలిగిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి, చైర్ పర్సన్ కొండ శ్వేత యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ , కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ::**

జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో, అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యుడు చిట్టెం విజయ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహా నాయకుడని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు సలీం, కౌన్సిలర్లు మహేష్, రాజేష్ ఘూట్, ఆర్టిఏ బోర్డ్ మెంబర్ పోషల్ రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువతీ ఆత్మహత్య...!

**కరీంనగర్ ఏప్రిల్ 14, మనసాక్షి:**



ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి 20వ డివిజన్ సింహాద్రి కాలనిలో జరిగింది. వివరాల్లోకి వెళితే రేకుర్తికి చెందిన ఆరెపల్లి సుస్మిత (బన్నీ) 20 మంగళవారం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే ఆన్లైన్ లో బ్రేడ్ ఆర్డర్ పెట్టుకోగా డెలివరీ బాయ్ వచ్చి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఇంటి పక్కనే ఉన్న వారికీ అడగగా వారు ఇంటికి వెళ్లి పిలవగా ఎంతకు బయటకు రాకపోవడంతో తలుపులు తీసి చూడగా ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుంటున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సుస్మితకు నాన్న లేరు అమ్మ ఒక అక్క తమ్ముడు ఉన్నాడు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**శివంపేట ఏప్రిల్ 14 మన సాక్షి**



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా సిఐటియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు మండల కేంద్రమైన శివంపేటలో మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఐదు ఆరు నెలల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయన వెంట ఆ సంఘం నాయకులు నర్సింలు స్వామి వెంకటేశం తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్135 జయంతి



**మందమర్రి 14ఏప్రిల్ మనసాక్షి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సింగరేణి పాటశాల మైదానం ముందుగల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగం రచించిన రాజ్యాంగ దాత దాదాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు .అతను రాజ్యాంగాన్ని రచించడం . ద్వారానే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి సీఐ గంగాధర్

**ఆమనగల్లు,ఏప్రిల్ 14 మనసాక్షి:**




లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో 14వ రోజు ఉచిత రాగిజావ పంపిణీ కార్యక్రమానికి స్థానిక సీఐ గంగాధర్ సార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడ్తాల్ గ్రామ పేద ప్రజల దాహం తీర్చుట కొరకు వేసవికాలం వడదెబ్బ నుండి కాపాడుకోవడం కోసం పట్టణ పేద ప్రజలకు ఉచితంగా పోషకాలు కలిగిన రాగి జావా అంబలి ప్రతిరోజు 400 మందికి వేసవికాలంలో పంపిణీ చేయడం ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్నటు వంటి లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వస్విక్ ఫౌండేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ చంద్రశేఖర్,క్లబ్ సభ్యులు బీసీ సంఘం నాయకులు పిప్పళ్ళ వెంకటేష్,దోనాదుల మహేష్, పిఆర్ఓ లయన్ పాషా లియో తరుణ్,ధర్మేందర్,రాజు నాయక్, కృష్ణ నరేష్ గౌడ్,రాంజీ నాయక్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఆర్టీజన్ కార్మికుల వినతి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**



తెలంగాణ విద్యుత్ ఆర్టీజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నారాయణ పేట జిల్లా ఆధ్వర్యంలో ఏడవ రోజు సమ్మెలో భాగంగా మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాల కోసం అందరు పాటుపడాలని కొనియాడారు. రాజ్యాంగబద్ధమైన సమ్మెలో కొనసాగుతూ అంబేద్కర్ విగ్రహానికి ఆర్టీజన్ కార్మికులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విద్యుత్ సంస్థలో రాజ్యాంగంలో లిఖించబడిన విధంగా కార్మికులకు ఆర్టిజన్ కార్మికులకు 1947 ముందు వున్నా చట్టాలను విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయ్ కి అంటగట్టడం వల్ల స్వతంత్ర భారతదేశంలో విద్యుత్ సంస్థలో బ్రిటిష్ చట్టాలను తొలగించాలని ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఇంప్లిమెంట్ చేయాలని రాజ్యాంగ నిర్మాత డా. బిఅర్. అంబేద్కర్ పులమాల వెసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఐ. ఎఫ్ టి యు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజనెయులు గౌడ్, ఎస్సి. ఎస్టి. డివిజన్ నాయకులు వెంకటన్నా మద్దతు తెలుపారు.
రాష్ట్ర జెఎసి నాయకుడు రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్ దార్, డివిజన్ చైర్మెన్ నర్సింహులు, కో ఛైర్మన్ లక్ష్మీకాంత్, కన్వీనర్ రమెష్, జైపాల్, శ్రీధర్ఇతరనాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 మనసాక్షి :-**



భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వాడవాడలా అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పి ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు ఇదివరకే వివరించడం జరిగిందన్నారు. చదువు ఒక్కటే మార్గమని ఎంచుకొని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కష్టపడి చదివి విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించడానికి తన మేధాశక్తిని ఉపయోగించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్, సదా శివ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్ . డి. సి. రాజేందర్ గౌడ్, ఆర్ అండ్ బి ఈ. ఈ. వెంకట్రాములు, షెడ్యూల్ కులాల అధికారి అబ్దుల్ ఖలీల్, మున్సిపల్ కమిషనర్, నరసయ్య, సి పి. ఓ. కాగా వాహన్, డి . పి. ఆర్. ఓ. రషీద్, ఆర్టీవో మేఘా గాంధీ, కౌన్సిలర్ మహేష్, సంఘం నాయకులు, శరణప్ప, ఆశప్ప, కృష్ణ, సూర్యకాంత్, ఈశ్వరమ్మ, మాధవ సోఫీ, రమేష్, విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుక.

**కొడంగల్ ఏప్రిల్ 14 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశ చరిత్రలో గొప్ప నాయకుడని ఆయన అన్నారు. అతను రాజ్యాంగానికి రచించడం ద్వారా నే పేద బడుగు బలహీన వర్గాలకు ఆశయ సాధన కోసం, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాన్ని ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోడు వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్రావు, దౌల్తాబాద్ స్థానిక సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, వళ్య నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**వెల్దండ ఎప్రిల్ 14 మన సాక్షి:**



వెల్దండ మండలంలోని అన్ని గ్రామాలలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం బొల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో, చల్లపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్, యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పడాల వెంకటేష్, యూత్ సభ్యులు రవి, పోలే అంజయ్య, కొమ్ము వెంకటయ్యలు మాట్లాడుతూ.. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితోనే రిజర్వేషన్లు దక్కాయి అన్నారు. అనంతరం..గ్రామానికి చెందిన కొమ్ము అభిలాష్ మహారాజ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతు సహాయంగా రూ. 2 వేల రూపాయల విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి అన్నపూర్ణ, బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, ఆలంపల్లి కృష్ణ, శ్యామ్, పకాడి రామస్వామి, పకాడి పరమేశ్వర్, అల్లాజి, మాసయ్య, అర్జున్, రామాంజనేయులు , వినోద్ కుమార్, మణిపాల్ నాయక్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**నర్సింహులపేట, ఏప్రిల్14, మనసాక్షి:**



ప్రజల భద్రతకు మరింత బలోపేతం చేస్తూ "ఎరైవ్"ఎలైవు' 'కార్యక్రమంలో భాగంగా నర్సింలపేట మండల కేంద్రంలో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ మంగళవారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య సహకారంతోమండల కేంద్రంలో నిత్యం వాహనాల రాకపోకలతో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ భక్తుల భద్రత దృష్ట్యా, సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్సై సురేష్ తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేర నియంత్రణతో పాటు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ఇతర గ్రామాలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ సురేష్ సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జినుకలరమేష్, సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కాస యాకయ్య, వార్డ్ మెంబర్లు షేరి గోపి, దూరు శ్రీపాల్, నయీమ్ పాషా, ఉపేందర్, గ్రామస్తులు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం నింపిన అంబేద్కర్

**మేడ్చల్, 14 ఏప్రిల్, మన సాక్షి**



: మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి లక్ష్మాపూర్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై భీమ్ సంఘం అధ్యక్షుడు పారుపల్లి జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జాము రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కల్పించిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. తన కలంతో రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు సమాన హక్కులు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. పవన్ కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం, కౌన్సిలర్లు చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, కటికల శ్రీవాణి వైద్యనాథ్, ఆది అజయ్ కుమార్, 3, 5 వార్డుల కాంగ్రెస్ అధ్యక్షుడు కటికల గోపి, జనరల్ సెక్రటరీ కొమ్ము లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, నాయకులు కటికల వైద్యనాథ్, క్యాతం మధు కృష్ణ, మర్యాల వీరేశం గుప్తా, కామిడీ వెంకట నరసింహారెడ్డి, లగిశెట్టి రాంప్రసాద్, బండి జగన్నాథం, క్యాసారం సాయి శ్రీనివాస్ చారి, క్యాసారం ఉదయ్ చారి, బండి రవీందర్, శాడ శావుకారి, దప్పు సురేష్, డబ్బు రతన్, బందెల ప్రభాకర్, పారుపల్లి మహేష్, బందెల మహిపాల్, పారుపల్లి భూపాల్,
డబ్బు గణేష్, కొమ్ము నరేష్, పారుపల్లి గోపాల్, దప్పు మహేష్, పారుపల్లి ఎల్లం, చిల్లకొల్ల నర్సింహులు, కావలి నాగరాజు, గుగులావత్, వెంకటేష్, అంగడి ముత్యాలు, కీసరి వెంకటేష్, వట్టెం వేణు, చింతల ముత్యాలు తదితర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# సమసమాజ నిర్మాణం కోసం పరితపించిన మహానేత

**జహీరాబాద్ ఏప్రిల్14:మనసాక్షి**



సమసమాజ నిర్మాణం కోసం పరితపించిన మహా నేత అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిధర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా మరియు దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్య, సంఘటిత శక్తి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యునూస్, సిడిసి చైర్మన్ ముబీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ద
అధ్యక్షుడు నాగిరెడ్డి, కౌన్సిలర్లు జమిలోద్దిన్, జాఫర్, అక్రం, జహంగీర్, అతిక్
అక్కాని, నిజాం, మాజీ వైస్ యం. పి. పి రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అక్తర్ గోరి, ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గోపాల్, ఇమామ్ పటేల్, బర్కత్, రాములు, పాండు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14(మన సాక్షి ):**

అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ, రంగాలలో సమన్యాయం జరగాలని ఆకాంక్షించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సాధనకు ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దాం అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం అన్నారు. మంగళవారం వెంకటేశ్వర్ నగర్, హనుమాన్ నగర్ లలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం. ఈ కార్యక్రమం మాల మహానాడు నాయకులు నాగుల మల్లేష్, అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, టీ. నర్సింలు, ఎర్రన్న, మీసా రాజు, వీరేష్, శంకర్ సింగ్, పరమేష్ గౌడ్ రాములు, కాసిం యాదవ్, జోగారావు, రవి, శ్రీశైలం, మాల మహానాడు నాయకులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**పటాన్చెరు, ఏప్రిల్ 14/(మన సాక్షి) :**

పటాన్చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల కౌన్సిలర్లు సతీష్ ముదిరాజ్ అశోక్ అన్నారు మంగళవారం వావిలాల గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ రవీందర్ పోచయ్య హాజరయ్యారు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల హక్కులు కల్పించిన సమాన న్యాయం సాధించడంలో డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు అణగారిన వర్గాల హక్కుల సాధనకై కృషి చేసిన మహానీయుడా అని కొనియాడారు సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా యువత నడవాలి అన్నారు స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు సతీష్ అశోక్ మాజీ సర్పంచ్ రవీందర్ స్థానిక నాయకులు పోచయ్య నర్సింలు బండి వెంకటేష్ అశోక్ మహేష్ ప్రభాకర్ నరేష్ కుమార్ శ్రీనివాస్ గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొడకంచిలో ఘనంగా135వ అంబేద్కర్ జయంతి

**పటాన్చెరు, ఏప్రిల్14 (మనసాక్షి) :**



పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో 9వ వార్డు కౌన్సిలర్ ఉన్యల శ్రీలత నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం సమానత్వం స్వేచ్ఛ అనే విలువలు కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు సమాజంలో అందరికీ సమాన న్యాయం అందించిన మహనీయుడు అని నేటి యువత అందరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆయన ఆలోచనలు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, దుబ్బ శ్రీనివాస్, పాతూరి భాస్కర్ ,నాగని మల్లేష్ యాదవ్, ఎరుకలి గోపాల్, అంబేద్కర్ సంఘ నాయకులు బేగరి యాదగిరి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ రెడ్డి అన్నదానం

**నాచారం, ఏప్రిల్14, మన సాక్షి:**



అంబేద్కర్ జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలోఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. పరమేశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి ఆదర్శం అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టిన సంతోష్ రెడ్డిని ఆయన అభినందించారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులైన అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ తండ్రులు బ్రిటిష్ భారతీయ సైన్యానికి చెందినవారని, పూలే కుమారుడు కూడా ఆర్మీ కి చెందిన వ్యక్తి అని తాను కూడా ఆర్మీ లో పనిచేసి వచ్చినవాడినని తాము సైనిక కుటుంబం అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిన్నారంలో అంబేద్కర్ జయంతి

**పటాన్చెరు, ఏప్రిల్ 14/(మనసాక్షి)'**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 135వ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ గారి స్ఫూర్తితో..ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా జిన్నారం మున్సిపాలిటీ ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మున్సిపాలిటీ అధ్యక్షులు వడ్డే కృష్ణ జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్లు ప్రవీణ్ దీన మానసా రఘు పర్వతాలు యాదవ్ ప్రవీణ్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.